

షాదీముబారక్, సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్, ఫిబ్రవరి 18 : ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందిస్తున్నామని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డితో కలిసి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ గౌతంకుమార్, ఎంపీడీవో సంధ్య, డీటీ వినోద్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, టీపీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్, ఏఎంసీ వైస్ చైర్మన్ జంగయ్య, డైరెక్టర్ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు రాంరెడ్డి, మాధవరెడ్డి, యాదయ్య, మల్లేశ్, మాజీ సర్పంచ్ ప్రవీణ్, నాయకులు రాములు, రవియాదవ్, శ్రీనివాస్‌యాదవ్, మహేందర్‌ముదిరాజ్, వెంకట్‌రెడ్డి, రమేశ్, రాజేశ్, అనిల్‌కుమార్, యాదగిరిచారి, రాఘవరెడ్డి, రమేశ్, విజయరాజు, విక్రంరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, అంజి పాల్గొన్నారు.

నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడితే జరిమానా

మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య

కొత్తూరు, ఫిబ్రవరి 18: 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లు వాడితే రూ. 500 నుంచి రూ. 5వేల వరకు జరిమానా విధిస్తామని కొత్తూరు మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య హెచ్చరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య ఆధ్వర్యంలో కొత్తూరు పాత మున్సిపల్ చైర్‌పర్సన్ మంగళవారం తడి, పొడి చెత్త, సింగల్ యూజ్ ప్లాస్టిక్ ఉపయోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ చెత్త వాహనాలకు ఇవ్వాలని సూచించారు. చెత్తను వేరుచేసి ఇవ్వడం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ 120 మైక్రాన్లు కన్నా ఎక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లను వాడాలన్నారు. ముఖ్యంగా వీధి వ్యాపారులు, దుకాణ యజమానులు ఈ విషయంలో నిబంధనలు పాటించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కౌన్సిలర్ సోమ్లానాయక్, నాయకులు సుదర్శన్ గౌడ్, దేవేందర్, మహిళా సంఘం సభ్యులు, దుకాణ యజమానులు, వీధి వ్యాపారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

దడి, పొడి చెత్తపై ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, మున్సిపల్ కమిషనర్ బాలాజీ

నేడు ఛత్రపతి శివాజీ

మహరాజ్ జయంతి

షాద్‌నగర్‌రూరల్, ఫిబ్రవరి 18 : శ్రీ చత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని నేడు బుధవారం షాద్‌నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించనున్నట్లు హిందూవాహిని, బజరంగ్‌దళ్, ఆరెకటిక సంఘం సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు పట్టణంలోని ఛత్రపతి శివాజీ విగ్రహం నుంచి భారీ స్థాయిలో బైకు ర్యాలీని నిర్వహించనున్నట్లు తెలిపారు.

చోరీ కేసులో వ్యక్తి రిమాండ్

కడ్తాల్, ఫిబ్రవరి 18: మండల పరిధిలోని పల్లెచెల్కతండాలో ఓ ఇంట్లో చోరీకి పాల్పడ్డ వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన కడ్తాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శివప్రసాద్ వివరాల ప్రకారం.. మండలంలోని పల్లెచెల్కతండాకు చెందిన జర్పుల బీచ్యానాయక్ ఈ నెల 9వ తేదీన పనుల కోసం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి బయటికి వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన దొంగ ఇంట్లోకి చొరబడి బీరువాలో దాచి పెట్టిన 1,10,000లను అపహరించాడు. మరుసటి రోజు ఉదయం బీచ్యానాయక్ బీరువా తెరిచి చూడగా అందులో దాచి ఉంచిన డబ్బు కనబడలేదు. గుర్తు తెలియని వ్యక్తులు డబ్బును అపహరించారని బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మంగళవారం ఎస్ఐ వరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు పల్లెచెల్కతండాకు చెందిన జర్పుల కుమార్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. ఆ డబ్బును తానే తీసినట్లు కుమార్ ఒప్పుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అతడి వద్ద నుంచి రూ.లక్ష స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం ఆమనగల్లు కోర్టుకు తరలించినట్లు సీఐ వివరించారు.

చెక్కులు అందజేత

చేవెళ్లటౌన్, ఫిబ్రవరి 18: సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల ఖర్చుల కోసం చేవెళ్ల డివిజన్‌కు రూ.44000 మంజూరయ్యాయని చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల ఖర్చులకు చేవెళ్ల డివిజన్‌లోని షాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామానికి రూ.22000, శంకర్‌పల్లి మండలంలోని కొండకల్ తండాకు రూ.22000 మంజూరయ్యాయని తెలిపారు. అందులో భాగంగానే మంగళవారం చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో వారికి చెక్కులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యం వికటించి మహిళ మృతి

మమత (ఫైల్)

చేవెళ్లటౌన్, ఫిబ్రవరి 18: వైద్యుల నిర్లక్ష్యంతో వైద్యం వికటించి ఓ మహిళ మృతి చెందిన ఘటన చేవెళ్లలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లాలోని పూడూరు మండలంలోని అంగడి చిట్టెంపల్లి గ్రామానికి చెందిన మమత మూడు రోజుల క్రితం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేటు దవాఖానకు వెళ్లింది. అక్కడ ఆపరేషన్ చేశారు. దీంతో సోమవారం సీరియస్‌గా ఉందని వేరే హాస్పటల్‌కు తీసుకువెళ్లాలని చెప్పడంతో వెంటనే మెహిదీపట్నంలోని మరో ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందిందని బంధువులు, కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని తీసుకొని వచ్చి ఆపరేషన్ చేసిన దవాఖాన ఎదుట ఉంచి వైద్యం వికటించి మమత మృతి చెందిందని పెద్ద ఎత్తున ధర్నా చేశారు. మృతురాలు మమతకు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని, వారికి న్యాయం చేయాలని ధర్నా చేయడంతో హాస్పటల్ యాజమాన్యం వారికి న్యాయం చేస్తామని చెప్పడంతో వారు ధర్నా విరమించారు.

వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరా రు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఏ (రెండేళ్ల కోర్సు) మొదటి, మూడో సెమిస్టర్ మె యిన్, అన్ని సెమిస్టర్‌లో బ్యాక్లాగ్, బీఎస్ – ఎంఎస్ (కంప్యూటర్ సైన్స్ – ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రాం) మొదటి, మూడు, అయిదు, ఏడో సె మిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 11 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

అబ్దుల్లాపూర్‌మెట్ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటల సాగుపై పలు సూచనలు తెలుసుకుంటున్న రైతులు

రైతులకు యాంత్రీకరణపై అవగాహన

అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 18 : మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని నిర్వహించారు. వవీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు వివిధ పంటల్లో యాంత్రీకరణ అంశంపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించి వ్యసాయంలో మెళకువలను తెలుకోవాలని సూచించారు. వరి నాటు యంత్రాలు, వరి కోత యంత్రాలు, ట్రాక్టర్లతో విత్తనం, దుక్కి దున్నే యంత్రాలు, పంటలకు పురుగు మందులు ఎలా పిచికారీ చేయాలో వివరించారు. ప్రతీ మంగళవారం జరిగే ఈ కార్యక్రమాన్ని మండల పరిధిలోని రైతులు హాజరై శాస్త్రవేతల సలహాలు, సూచనలు తెలుసుకోవాలని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పల్లవి, వ్యవసాయ విస్తరణ అధికారి రఘు, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్, పరిసర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

గోల్డ్ స్కీమ్ పేరుతో మోసం

నిందితుడి అరెస్ట్

కేసు వివరాలను వెల్లడిస్తున్న సీఐ విజయ్‌కుమార్

షాద్‌నగర్, ఫిబ్రవరి 18 : గోల్డ్ స్కీమ్, చిట్టీల పేరుతో జనాలను మోసం చేసిన వ్యక్తిని షాద్‌నగర్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఐ విజయ్‌కుమార్ కేసు వివరాలను వెల్లడించారు. కొందుర్గు మండలం ఆగిర్యాల గ్రామానికి చెందిన అవుసుల నరేష్ షాద్‌నగర్ పట్టణంలో నివాసం ఉంటూ పరిగి రోడ్డులో అంకిత్ అనే నగల షాపును ప్రారంభించారు. ఇందులో భాగంగానే ప్రతి నెలా రూ. 1000 చొప్పున 20 నెలలు చెల్లించే విధంగా గోల్డ్ స్కీమ్‌ను తయారు చేసి జనాల నుంచి డబ్బులను వసూలు చేశారు. నగలను తయారు చేయించి ఇస్తానని డబ్బులు, బంగారాన్ని తీసుకున్నారు. అనంతరం జనాలకు డబ్బులు ఇవ్వకుండా పారిపోయాడు. ఈ విషయమై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపామని, విచారణలో చేసిన నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. నేరానికి పాల్పడిన నరేష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. నిందితుడి నుంచి శ్రీలక్ష్మి నరసింహ గోల్డ్ స్కీమ్ బుక్స్, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

లబ్ధిదారులకు అవగాహన

పోమాల్‌పల్లిలో లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న మండల స్థాయి అధికారులు

కేశంపేట, ఫిబ్రవరి 18: ప్రభుత్వ పథకాల అమలుకోసం పైలెట్ గ్రామ పంచాయతీగా ఎంపికైన పోమాల్‌పల్లి గ్రామ లబ్ధిదారులకు మంగళవారం మండలస్థాయి అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గృహనిర్మాణశాఖ ఏఈ కరుణాకర్‌రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. గతంలో ఆన్‌లైన్ చేసిన స్థలాల్లో మాత్రమే పనులు ప్రారంభించాలని, పునాది వరకు నిర్మాణం చేపట్టాక లబ్ధిదారుల ఖాతాలో రూ.లక్ష వస్తాయన్నారు. తదుపరి బిల్లు గోడల నిర్మాణం పూర్తయ్యాక రూ.లక్ష, స్లాబ్ వేసిన తర్వాత రూ.లక్ష వస్తాయని, ఇంటి నిర్మాణం పూర్తయ్యాక చివరి బిల్లు వస్తుందన్నారు. 400ఎస్ఎఫ్‌టీకి తగ్గకుండా ఉండాలని, ఇంటి నిర్మాణంలో బాత్‌రూం, వంటగదితోపాటు రెండు బెడ్‌రూంలు ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎంపీవో, గ్రామ ప్రత్యేకాధికారి కిష్టయ్య, పంచాయతీ కార్యదర్శి ధనుంజయ్య, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఎంపిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నర్సరీల నిర్వహణ సక్రమంగా చేపట్టాలి

నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఎంపీవో

కేశంపేట, ఫిబ్రవరి 18: పల్లెల్లో పెంచుతున్న నర్సరీల నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎంపీవో కిష్టయ్య అన్నారు. మండలంలోని సంగెం, వేముల్‌నర్వ, ఇప్పులపల్లి, పాపిరెడ్డిగూడ, దేవునిగుడితండా, కొండారెడ్డిపల్లి గ్రామాల్లోని నర్సరీలను మంగళవారం పరిశీలించి మాట్లాడారు. వచ్చే వర్షాకాలంలో మొక్కలు నాటేందుకు నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాల మహానాడు మండల కమిటీ ఎన్నిక

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 18 : మాల మహానాడు శంకర్‌పల్లి మండల కమిటీని రాష్ట్ర కార్యదర్శి మాల వికాస్ సమక్షంలో మంగళవారం ఎన్నుకున్నారు. మాల మహానాడు శంకర్‌పల్లి మండల అధ్యక్షుడిగా శంకరయ్య, ఉపాధ్యక్షుడిగా ఎం.మల్లికార్జున్, ఎన్.వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా నర్సింహులు, కోశాధికారిగా రమేశ్, కార్యనిర్వాహక సభ్యులుగా సతీశ్, రాములు, వెంకటరాజు, మాల మాణయ్య, మధు, విష్ణు, జంగయ్య, కుమార్, మహేశ్, బుజ్జయ్య, మహేశ్‌బాబు, జైపాల్, సాయికుమార్, లక్ష్మణ్, నరేందర్, శీను, ఆకాశ్, మాల ప్రకాశ్, జగదీశ్, శేఖర్, ప్రచార కార్యదర్శులుగా మాల మాణిక్యం, నవీన్‌కుమార్, రవి, మహేందర్, శ్రీకాంత్, కిరణ్, ముఖ్య సలహాదారులు మాల బాలయ్య, మాల నర్సింహులు, బాలకిషన్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, అంబేద్కర్ సంక్షేమ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సిరీస్‌ను అందజేస్తున్న సందీప్‌కుమార్

క్రీడాకారుల అభివృద్ధికి కృషి

మంచాల, ఫిబ్రవరి 18: గ్రామీణ క్రీడాకారుల అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానని చేతాళ్ల సంజీవ మెమోరియల్ ట్రస్ట్ సభ్యుడు చేతాళ్ల సందీప్‌కుమార్ అన్నారు. మంగళవారం మంచాల మండల పరిధిలోని జాపాలలో జేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన జెట్టులకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌లను సంజీవ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా అందజేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో చేతాళ్ల సతీశ్, ప్రేమ్‌కుమార్, అశ్వక్, కుమార్, అఫీస్‌పాషా, శేఖర్, సాయికుమార్, లింగం, కిరణ్, వినయ్ పాల్గొన్నారు.

విదేశీభాషల డిప్లామా కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని విదేశీ భాషల డిప్లామా కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్రెంచ్, జర్మన్ భాషల్లో జూనియర్, సీనియర్ డిప్లమా అభ్యర్థులు తమ పరీక్షా ఫీజును వచ్చే నెల 5లోగా సంబంధిత కళాశాలలో చెల్లించా లని సూచించారు. రూ.300 అపరాధ రుసుముతో పదవ తేదీ వరకు చెల్లిం చవచ్చని చెప్పారు. ఈ పరీక్షలను ఏప్రిల్ నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాల కు www.osmania.ac.in లో చూసుకోవాలని సూచించారు.

దేవాలయ కమిటీ ఎన్నిక

రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌తో పాటు సభ్యులు

మంచాల, ఫిబ్రవరి 18: మండల పరిధిలోని తాళ్లపల్లిగూడ గ్రామంలోని శ్రీభవాని రామలిగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎస్‌కే భిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం దేవాదాయ శాఖ ఈవో మురళీకృష్ణ, ఇన్‌స్పెక్టర్ ప్రణీత్ ఆధ్వర్యంలో తాళ్లపల్లిగూడలో ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయంలో గ్రామస్తులతో కలిసి వారు సమావేశం నిర్వహించారు. ఇందులో ఆలయ చైర్మన్‌గా భిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, కమిటీ సభ్యులుగా హరికిషన్, ఐలయ్య, యాదయ్య, అనితలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో గ్రామస్తులు లచ్చిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం

బడంగ్ పేట, ఫిబ్రవరి 18: బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివ సాయి నగర్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని బడంగ్‌పేట బీజేపీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, వీర కర్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు హాజరై మాట్లాడుతూ బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉన్న సమస్యలు మాత్రం ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్నాయన్నారు. ప్రజలు ఇంటి పన్నులు అధికంగా చెల్లిస్తున్న సమస్యలు మాత్రం పరిష్కరించడం లేదని ఆయన మండిపడ్డారు. కేంద్రం నుంచి నిధులు ఇస్తున్నప్పటికీ నిధులు ఇవ్వడం లేదని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చిందో చర్చలకు సిద్ధంగా ఉన్నామని ఆయన సవాల్ విసిరారు. చాలా కాలనీలలో డ్రైనేజీ సమస్యలు ఉన్న, నీటి సమస్య ఉన్న పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. అధికారులు ఇప్పటికైనా కండ్లు తెరిచి కాలనీలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కాలనీలో ఉన్న ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కొత్తూరు, ఫిబ్రవరి 18: బీఆర్ఎస్ పార్టీ ఓ క్రమశిక్షణ గల కార్యకర్తను కోల్పోయిందని కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. కొత్తూరు మండలంలోని ఎస్‌బీపల్లిలో అనారోగ్యంతో మృతిచెందిన బీఆర్ఎస్ కార్యకర్త శివ పార్థివదేహానికి రవీందర్‌యాదవ్ మంగళవారం నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ శివ కుటుంబానికి అండగా ఉంటుందని చెప్పారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ, శ్రీశైలం, అజయ్ ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

కడ్తాల్, ఫిబ్రవరి 18: తలకొండపల్లి మండల పరిధిలోని ఆర్లకుంట తండాలో, ప్రముఖ వైద్యుడు జాంప్లానాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. తండావాసులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, శ్రీకాంత్, ఉదయ్, గిరిజనులు పాల్గొన్నారు.

39వ రోజుకు చేరిన దీక్షలు

దీక్షలో పాల్గొన్న భూ బాధితులు

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 18 : శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ తండా శివారులోని లంబాడ గిరిజన ప్రజలు తమకు సంబంధించిన 80 ఎకరాల బిలాదాఖల భూముల ఆక్రమణలపై చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 39వ రోజుకు చేరాయి. మంగళవారం దీక్షలో పాల్గొన్న భూ బాధితులు మాట్లాడుతూ.. తమ వద్ద నుంచి అక్రమంగా తీసుకున్న మా భూములను తిరిగి మాకు అప్పగించే వరకు మా పోరాటం ఆపేది లేదన్నారు. దీక్షలో రాథోడ్, రెడ్డి రవి, చందర్, పాత్లోత్ లక్ష్మణ్, గోపాల్, నిర్మల, వసుంధర, జంగయ్య, లక్ష్మణ్, టోప్యా, సేవ్యానాయక్, బంధం సురేందర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు, కొండకల్ మాజీ వార్డు సభ్యుడు రాజు, కైలాస్, అశోక్, దశరత్, మల్లేశ్, నర్సింహులు, రాఘవేందర్, అశోక్ పాల్గొన్నారు.

పేదలకు న్యాయం చేయాలని వినతి

ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం మండల కార్యదర్శి బాలరాజ్

కందుకూరు, ఫిబ్రవరి 18: పేదలకు న్యాయం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాలరాజు కోరారు. ఇండ్ల స్థలాలకు సంబంధించిన సర్టిఫికెట్ దారులకు స్థలాలు చూపించాలని ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. గుడిసెల సంఘం అధ్యక్షుడు రాయి కంటి శేఖర్, ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు సత్యం, రాములు యాదయ్య, జంగయ్య ,యాదమ్మ ,కవిత, పాముల అరుణ ,రాములు ,గంగమ్మ, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలను చించి వేయడంపై ఆందోళన

బడంగ్‌పేట, ఫిబ్రవరి 18: తుక్కుగూడ మహేశ్వరంలో బీఆర్ఎస్ ఫ్లెక్సీలను చించి వేయడంపై బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఆందోళనకు దిగారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను, ఆమనగల్ లో జరిగే రైతు ధర్నాకు సంబంధించిన ఫ్లెక్సీలను చించి వేయడం, మున్సిపల్ అధికారులు వాటిని తొలగించడంపై బీఆర్ఎస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాల కాలంలో ఏ పార్టీ ఫ్లెక్సీలను చించి వేయలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఫ్లెక్సీలు చించివేసిన వారిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. అధికారులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తే ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో రవి నాయక్, సల్మాన్ రాజు, రాజు నాయక్ ఉన్నారు.

క్రీడాకారులకు జర్సీలను అందజేసిన బీఆర్ఎస్ నాయకుడు రమేశ్

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

యాచారం, ఫిబ్రవరి18: గ్రామీణ క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించాలని బీఆర్ఎస్ మండల నాయకుడు రమేష్ అన్నారు. మండల పరిధిలోని ధర్మన్నగూడ గ్రామంలో క్రీడాకారులకు జర్సీలతో పాటు, క్రీడా సామగ్రిని తన సొంత ఖర్చులతో మంగళవారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ..విద్యార్థులు, యువకులు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల ప్రారంభం

కేశంపేట, ఫిబ్రవరి 18: మండల పరిధిలోని సంగెం గ్రామంలో ఉపాధిహామీ పనులను ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎంపీవో కిష్టయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పల్లె ప్రజలకు ఉపాధిని కల్పించేందుకు ప్రభుత్వం ఉపాధిహామీ పనులను నిర్వహిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 30మంది ఉపాధిహామీ కూలీలు పనుల్లో పాల్గొనట్లు వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శితోపాటు ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులు ప్రారంభిస్తున్న ఎంపీడీవో, ఎంపీవో